





రాజ యోగం


విచారణ

బ్రహ్మ బిలం










సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా


http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

SIMHA VIDYA SERIES.

బ్రహ్మాబిలము.

గుంటూరు,
చంద్రికా ముద్రాక్షరశాలయం...
ముద్రింపఁబడి
ప్రచురింపఁబడినది.

1922 సం॥

శ్రీరస్తు.

బ్రహ్మబిలము

శ్రీమదఖండ సచ్చిదానంద నిర్గుణపూర్ణమగు పర
మాత్మకు బ్రహ్మబిలమే నివాసస్థానము.

1. సీ॥ నీలతోయదమధ్య నీవారశూకవత్
పరిపూర్ణ కాంతిచే బ్రబలియుండు
శంపాలతలభాతిఁ జటులప్రకాశమై
చంచరీకమురీతిఁ జెలఁగుచుండు
కరికుంభమధ్యస్థ ఘనమౌక్తికద్యుతుల్
వెలయఁబ్రకాశమై యలరుచుండు
ఋతుశరత్కాలంబు రూఢిగావ్యాపించునట్లు వెలుఁ
చంద్రచంద్రికలీలఁ జెలఁగుచుండు
పద్మగర్భోదయంబైన భానుపగిది
పటిమ దీపించుఁజటులహృత్పద్మమందు
పరమహంసవిహారచిత్ప్రణవధార
పదులనైదింటశోభిల్లు బ్రహ్మబిలము.

టీ॥ పద్మగర్భోదయంబు=కమలములోని భాగమునకు ఉన్నతినిగలుగఁజేయునది—కమలములను వికాసము కలుగఁజేయువాఁడు,ఐనభానుపగిదిన్=అయినట్టి సూర్యునివలె, పటిమన్=పటుత్వముతో, దీపించు=ప్రకాశించునట్టి, చటులపాత్పద్మమ్మునందున్ = వికాసము నొందినమనఃకమలమునందు, పరమహంసవిహారచిత్పదవధార = వేదాంతవేత్తలువిహరించునట్టి చిత్పదవమార్గమైన, పదులనైదింటన్=పంచాశద్వర్ణాత్మకమై, శోభిల్లు=వెలుఁగునట్టి, బ్రహ్మబిలము = బ్రహ్మరంధ్రము, నీలతోయదమధ్యనీవారశూకవత్—నీల=నల్లనైన, తోయద=కంటి గుడ్డుమొక్క,మధ్యనదుమను, నీవారశూకవత్=నివ్వరిధాన్యపుములుకునేసూక్ష్మమైనదై, పరిపూర్ణకాంతిచేన్ = నిండినకాంతిచేత, ప్రబలియుండున్=అతిశయించియుండును, శంపాలతలభాతిన్=మెఱుపుతీఁగలవలె, చటులప్రకాశమై=అధికప్రకాశముకలదై, చంచరీకములీలన్ = తుమ్మెదలవలె, చెలఁగుచుండున్ = ప్రకాశించుచుండును, కరికుంభమధ్యస్థఘనమౌక్తికద్యుతుల్ = ఏనుఁగుకుంభములోపలనుండెడి దొడ్డవియయినముత్యాలకాంతులు, వెలయన్=

ప్రకాశింపఁగా, ప్రకాశమై=ప్రకాశముకలదై, అలరుచుం
డుఁ =వికాసమునొందుచుండును. ఋతుశరత్కాలంబు
=శరదృతువునందు, రూఢిగాఁ=ప్రశస్తముగా,వ్యాపించు
=అంతటనుప్రసరించునట్టి, చంద్రచంద్రికలీలఁ = చంద్రు
రుఁడువెన్నెలవలె, చెలఁగుచుండుఁ=వెలయుచుండును.

తా॥ కమలములనువికసింపఁ జేయునట్టి సూర్యునివలె
మిక్కుటమైన వెలుఁగుతో వికాసమునొందిన మనఃకమల
మునందు వేదాంతవేత్తలకు విహారస్థానమగుచు చిత్ప్ర
ణవమార్గమై యక్షరపరబ్రహ్మముతో వెలుఁగునట్టి బ్రహ్మ
రంధ్రముకంటెయొందలి నల్లగుడ్డుయొక్క నడుమను నివ్వరి
ధాన్యపుముల్లువలెనే సూక్ష్మమైనదై పరిపూర్ణకాంతితో
నొప్పుచుండును. మెఱపుతీఁగ తళతళవెలుఁగునట్లు వెలుఁ
గుచు భ్రమరముంబోలె వర్తిల్లుచుండును, ఏనుఁగుకుంభ
మునందుఁబుట్టిన ముత్యాలపూసలకాంతులవంటి కాంతుల
తో తేజరిల్లుచుండును. శరత్కాలమునందుస్వచ్ఛమయిన
యాకాశమునందునిండి వెలుఁగుచున్న పున్నమనాటి వె
న్నెలవలె స్వచ్ఛముగా వెలుగుచుండును అని తాత్పర్యము.

నీలతోయదము:— తోయము అనఁగా ఉదకము. తోయమునుధరించినది తోయదము. కంటిగ్రుడ్డునందు నీరున్న కారణమున తోయదమని చెప్పఁబడెను.

చంద్రిక:— బ్రహ్మరంధ్రము పున్నమనాటివెన్నెలవలె స్వచ్ఛముగానున్నది. అనఁగా ఆణవకార్మిక మాయిక మాయేయ తిరోధానములను పంచమలములు లేక శుద్ధముగాను నిర్మలముగాను నున్నదని తెలియవలయును.

బ్రహ్మబిలము:— ప్రత్యక్షముగఁగనఁబడెడి యీస్థూల దేహమందు మూలాధారమునుండి కపాలకుహరమువఱకు వీణాదండమువలె నొక వెన్నెముకయుండును. దానిని బ్రహ్మదండియని చెప్పుదురు. ఆవెన్నెముకమధ్యను గొట్టమువలె సూక్ష్మరూపముగనుండు రంధ్రమును బ్రహ్మనాడి యందురు. ఆనాడి ఇడాపింగళనాడులకు మధ్యనుండినదై 'సుషుమ్న' యనుపేరఁ బరగుచున్నది. ఈసుషుమ్నయే బ్రహ్మాత్మైక్య ప్రతిపాదకమైనది గనుక బ్రహ్మనాడి యని చెప్పఁబడును. ఈసుషుమ్న కంతర్గతముగా కుండలినీశక్తి గలదు. ఈవీణాదండమునకు వీణకుమెట్లువలెనే యొకటి

మీాఁదనొకటిగా ముప్పదిమూఁడుపూసలుండును. అందు మొదటియేఁడిటినే మెడపూసలని కడమయిరువదియాఱింటిని వెన్నుపూసలనియుఁ జెప్పుదురు. ఈవెన్నెముకకే బ్రహ్మదండి మేరువు నను పేరులు. ఈపూసలనడుమ నాళముండును. అదియే సుషుమ్నా నాళము. ఈనాళముగుండ సుషుమ్న అధోముఖముగమూలాధారమునకువచ్చి మనస్సును విషయములకు పోవునట్లుచేసి తాను తిరిగి యూర్ధ్వముఖముగావ్యాపించుచు వెన్నుపూసలను మెడపూసలనుదాఁటి పెద్దనాళ ముతోఁ గలియును. ఈపెద్దనాళమునకే "బ్రహ్మబిలమనియు" బ్రహ్మరంధ్రమనియు పేరులు. ఈసుషుమ్న కడుకోమలమైనదియును బహుమృదువైనదియునుగావున నేయుపాయమును గలుగకుండ శిరస్సునందలికపాలకుహారమునెడిదట్టమయిన యెముకల పెట్టెలో నిమడ్చఁబడి అతి జాగ్రత్తతోఁగాపాడవలసివచ్చెను. ఈసుషుమ్న యుండెడు స్థానము బ్రహ్మరంధ్రము. ఇదియే ప్రాణాధారము. ఈసుషుమ్న అతికోమలమును సుకుమారమునై యిడాపింగళలను నాడులతో మూలాధారమునుండి యూర్ధ్వముఖముగాఁ బోయి "కుండలీశక్తి" యను పేరితోఁ గపాలకుహారమునఁ

ప్రవేశించి యచటనుండి నాలుకకొనకుఁజేరి "సరస్వతి" యనుపేరిటఁ బ్రసిద్ధమగుచున్నది. ఈసుషుమ్న మూలాధారమునుండి సహస్రారముదనుక వ్యాపించుచు పశ్చిమాభిముఖమై భ్రూమధ్యమందు ఇడాపింగళానాడులతోఁగలిసియుండును. ఆస్థానమే త్రివేణీసంగమము, త్రికూటము, ఆజ్ఞాచక్రము అని చెప్పఁబడును. సుషుమ్న తెల్లనిరంగుగలదిగాన శుక్లనాడియని పరబ్రహ్మమునుగురించిన జ్ఞానమునకు సాధకముగావున బ్రహ్మనాడియనియును జెప్పఁబడును. ప్రయాగలో సరస్వతివలెనే సుషుమ్నయును గుప్తగామినియని తలంచునది.

చెవులు కన్నులు ముక్కు నాలుక వీనినుండి యేఁడునాడులు మేదస్సు (brain) నందు సుషుమ్నతోఁ గలియును. ఆస్థానమునే బ్రహ్మరంధ్రమనియు, బ్రహ్మబిలమనియు, సప్తపథయనియుం జెప్పుదురు. అచ్చటనే సహస్రారముండును. శ్రోత్ర! చక్షుర్జిహ్వా ఘ్రాణములనుండిపోవునాడులుకలియు స్థానము గనుక దీనినే చతుష్పథమనియు శృంగాటకమనియుం జెప్పుదురు. పరబ్రహ్మముయొక్క నివాసస్థానమగుటవలన బ్రహ్మబిలమనియుం జెప్పుదురు.

బ్రహ్మరంధ్రము.—భూపతనమైనతోడనే బిడ్డలకు నడినెత్తిన మృదువైనగుంట యొకటియుండును. ఆగుంటకు దిగువతట్టున నొకకమలముండును. దీనికే సహస్రారకమలమనిపేరు. శిశువు గర్భములోనున్నప్పుడు యీకమలము వికసించియుండును. ఆకారణముననే గర్భములోనిబిడ్డలకు నేడవమాసము మొదలు భూపతనమువఱకు జ్ఞానమువొందై భూపతనమయినతోడనే యజ్ఞానమనెడిమాయ యావరించి యీకమలము ముకుళించుకొనిపోవును. గర్భములోనున్నప్పుడు శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వాఘ్రాణములయందు ఆత్మవిస్తరించలేదు. కావున ఆయింద్రియములయొక్కవిషయములును లేవు. బ్రహ్మబిలము అనఁగా బ్రహ్మరంధ్రము నుండియే జ్ఞాననేత్రముద్వారా శిశువు గర్భనరకమందుండియును సమస్తమును తెలిసికొనును. నాభివద్దనుండివచ్చెడి తీఁగగుండ తల్లిభుజించిన పదార్థములయొక్క రసమును అనుభవించును. ఈబ్రహ్మరంధ్రముగుండనే ఆత్మస్థూలశరీరములో ప్రవేశించును.

☞ భూపతనమైనది మొదలు బిడ్డలకు మాడునఁ జమురుపెట్టి పసుపురాచుట యాచారమని సర్వత్ర తెలిసినవిష

యమే. ఇట్లు దినదినమును జమురురాయరాయ బిడ్డలకు నడినెత్తిన నుండెడిగుంట పూడికనుపడకుండును. పండ్రెండు సంవత్సరములకు యెముకలన్నియు నతుకుకొని తల గట్టి పడును.

సహస్రారకమలముననే బ్రహ్మరంధ్ర ధమనియు ఆ కమలముయొక్క మధ్యనుండెడి నాళముననే సుషుమ్నా నాళమనియుం బేరులు. సుషుమ్న మూలాధారమునుండి తిరిగివెళ్ళునపుడు తనంతోడనుండెడు ఇడపింగళయును నిరు చేడియల నిరుపక్కల నిడికొని నూఱునాడులతో ననా హాతమునకువచ్చి యానూఱునాడుల నక్కడవిడిచి యూర్ధ్వముఖవ్యాపినియై శిరస్సునకుఁ బోవును.

హృత్పద్మము:—ఇదియే సహస్రారకమలము. ఈకమలము కపాలకుహరమందుండును. దీనినిగూర్చి బ్రహ్మవిద్యయందు విశదముగ వ్రాయఁబడెను.

పరమహంస:—అనఁగా బ్రహ్మవేత్త, బ్రహ్మవేత్త, బ్రహ్మవిద్వరుఁడు, బ్రహ్మవిద్వరీయుఁడు, బ్రహ్మవిద్వరిష్ఠుఁడు అని బ్రహ్మవేత్తలు నాలుఁగువిధములు. ఈనలుగురికి ముక్తి

సమానమని తెలియునది. అందు బ్రహ్మవేత్త—కర్మ ఫల
త్యాగియై నిత్య నైమిత్తికకర్మలను యథావిధిగ జరుపుచు
యదృచ్ఛాలాభ సంతుష్టియును నిరహంకారమును సర్వ
భూతదయాళుత్వమును గలిగి యాత్మారాముండును నాత్మ
తృప్తుండునై కామక్రోధలోభమోహమద మాత్సర్యంబు
లనెడుఅరిషడ్వర్గంబు లేక ప్రియాప్రియములు నిందాస్తుతు
లు మానావమానంబులు శత్రుమిత్రులనెడు భేదములు లేక
సంచరించువాఁడును, గుణాతీతుండును, దర్పణమును రూప
ముంటనిరీతిని నాలుకకు నేతిజిడ్డంటనిరీతిని కుమ్మరపురుగు
వలె అంటియంటకయుండువాఁడును బ్రహ్మవేత్తయని
చెప్పఁబడును. అగ్నిచేఁ గాలినపత్రము పత్రమువలెనే గను
పడునట్లు అజ్ఞానదృష్టిచేత శరీరసహితముగాఁ గనుబడును.
నిజముగాఁజూచినచో అశరీరుఁడనియే చెప్పవలయును.
ఆతఁడే సుందరస్త్రీని సూకరముగఁజూచును. బ్రహ్మవిద్వ
రుఁడు—కర్తలనువదలి సంప్రాప్తసుఖదుఃఖము లనుభ
వించుచు సమాధినిష్ఠాగరిష్ఠుండై యుండువాఁడు బ్రహ్మ
విద్వరుఁడని చెప్పఁబడును. బ్రహ్మవిద్వరీయుఁడు—సర్వ
కాలములయందు సహజామనస్క రాజయోగ నిష్ఠాగరి

ష్ఠుండై బరులవలన మేలుకొలుపంబడి కించిదాహారంబుఁ గొనుచు నిద్రఁబోవువానివలె విశ్వమును మఱచియుండు వాఁడు. బ్రహ్మవిద్వరిష్ఠుఁడు.—బాహ్యాంతరములు మఱచి నిరంతర నిర్వికల్పసమాధినిష్ఠుండై ప్రకాశించువాఁడు.

2. సీ॥ పద్మకోశద్యుతి ప్రతికాశమై మించి
పావకస్థానంబు పైఁదనర్చి
ప్రాణానిలాపాన పరిపూర్ణసంచార
కుంభకస్థానత త్కుహరమందు
తాలుమూలాంతర ద్వాదశస్థానమా
పరనాళవీథులఁ బ్రబలఁగలిసి
లింగాంగసంధాన లీలానుకూలమౌ
హంసాక్షరద్వయుం బాశ్రయించి
యుర్వివర్ణద్వయంబున కూర్పమైన
వర్ణభేదంబులును లేని వనితఁగనుచు
వనితఁగనుచూపులో స్వర్ణవర్ణమగుచు
బదులనై దింట శోభిల్లు బ్రహ్మబిలము.

టీ॥ పద్మకోశద్యుతిప్రతికాశమై=తామర మొగ్గ వెలుఁగునుబోలినదై, మించి=అతిశయించి, పావకస్థానంబుపైఁ

—అగ్నిపదముమీఁదఅనఁగా భ్రూమధ్యస్థానమునకు మీఁద, తనర్చి = ఒప్పినదై. ప్రాణానిలాపాన పరిపూర్ణసంచార కుంభకస్థాన తత్కుహరమందుఁ — ప్రాణానిల = ప్రాణవాయువుయొక్క. అపాన = అపానవాయువుయొక్క. పరిపూర్ణ=నిండిన—అనఁగా కొఱఁతలేని, సంచార=సంచారముగల, కుంభకస్థాన=కుంభకస్థానమనెడి, తత్కుహరమందుఁ = ఆకపాలకుహరమందలి దహరాకాశమనెడి బ్రహ్మరంధ్రమునందు, తాలుమూలాంతరద్వాదశస్థానమాపరనాళవీథులఁ— తాలుమూల = దవుడలమొదళ్లయొక్క, అంతర=లోపలిదయిన, ద్వాదశస్థానమా=సహస్రారకమలముయొక్క, పర=పరమునుదెలుపునట్టి, నాళవీథులఁ=రంధ్రములమార్గములందు, ప్రబలఁ = అతిశయిల్లగా. కలిసి=కూడి, లింగాంగసంధానలీలానుకూలమా=జీ

ఎ లి 'పమైన వినోదవ్యాపారమునకు ననువైన హంసాక్షరద్వయంబుఁ=హకారము సకారము అనునట్టి యక్షరములను రెంటిని, ఆశ్రయించి = సేవించి—అనఁగా హంసస్వరూపమగు పరబ్రహ్మమును చక్కఁగవిచారణచేతను లక్ష్యానుసంధానముచేతను తెలిసికొని, ఉర్విఁ=భూ

మియందు, వర్ణద్వయంబునకున్ =హకారసకారములనెడి రెండక్షరములకు, ఊర్ధ్వమైన=మీఁదిదయిన, వర్ణభేదంబులును=జాతిభేదములు, లేనివనితన్ =లేనిదయిన ముక్తికాంతను, కనుచున్=చూచుచు, వనితఁగనుచూపులోన్=ఆ ముక్తికాంతనుజూచిన చూపునందు, స్వర్ణవర్ణమగుచున్= స్వచ్ఛమగు బంగారమువలె మలినరహితమైనదై—ఆనఁగా ఆణవ కార్మిక మాయిక మాయేయ తిరోధానము లనెడు పంచమలములును లేనిదై, పదులనైదింటన్=అయిదు పదులచేత, పంచాశద్వర్ణాత్మకమై, బ్రహ్మబిలము=బ్రహ్మరంధ్రము, శోభిల్లున్=వెలుగుచుండును.

తా॥ తామరమొగ్గవలె వెలయునట్టి యగ్నిపదమయిన భ్రూమధ్యస్థానముకుమీఁద ప్రాణాపానవాయువులు అడ్డములేక సంచరించునట్టి కుంభకస్థానమందు తాలుమూలములలోనుండి మూర్ధస్థానమువఱకు వ్యాపించినాడీరంధ్రములందుఁ జక్కఁగా గలిసికొని జీవేశ్వరైక్యలీలలకు సనునై ద్వ్యక్షరాత్మకమయిన పరబ్రహ్మమును తెలిసికొని, యాపరబ్రహ్మతోడి భేదము నెఱుఁగక కుంభకస్థానమునకు మీఁదై వర్తించునట్టి ముక్తికాంతను జూచుచు నాచూపు

నందు స్వచ్ఛమగు బంగారమువలెనే మలినరహితమైనదై పంచమలములు లేనిదై పంచాశద్వర్ణాత్మకాక్షరపరబ్రహ్మముచేత బ్రహ్మబిలము ప్రకాశించుచుండునని తాత్పర్యము.

<u>పావకస్థానము.</u>—ఆజ్ఞాచక్రమందు హకారసకారములనెడు సూర్యచంద్రమండలముల మధ్యనుబిందువనెడు అగ్నిమండల ముండుటనుబట్టి భ్రూమధ్యమే పావకస్థానమని చెప్పఁబడెను.

<u>ద్వాదశస్థానము:</u>—ఆజ్ఞాచక్రమునకుమీఁద పండ్రెండంగుళములదూరమున సహస్రారచక్రముండుటచేత సహస్రారము ద్వాదశస్థానమనియు ద్వాదశాంతమనియు చెప్పఁబడును. ఆజ్ఞాచక్రమునకుఁ బైన నొకయంగుళము వఱకు శక్తియని దానిపైన మూఁడంగుళముల వఱకు వ్యాపినియని ఆవల నాలుఁగంగుళములదాఁక సమనయని ఆమీఁద నాలుఁగంగుళముల వఱకు ఉన్మనియని సుషుమ్నకుఁ బేరులు.

<u>కుహరము.</u>—ఆత్రిగుహా; దహరాకాశము.

లింగాంగసంధానం.—హాకారబిందు సకారములే హాంస. హాకారము శివబీజము, సకారము శక్తిబీజమును, ఈ రెంటిమధ్యను శివశక్తులకు ఐక్యస్థానమై బిందురూపమగు బుద్ధితత్వము ప్రకాశించుచుండును. హాకారమే శుక్లము సకారమే రక్తము. ఈరెంటియొక్క సంయోగమే బిందువు. హాకారమే సూర్యనాడి లేక పింగళ యని చెప్పఁబడి కుడిముక్కున వాయువును బీల్చును. సకారమే చంద్రనాడి లేక యిడయని చెప్పఁబడి ఎడమముక్కున వాయువును బీల్చును, మధ్యనుండెడి బిందువు తేజోనాడియని లేక సుషుమ్నయని చెప్పఁబడును. సకారము శక్తిబీజముకనుక బుద్ధి సకారమువైపున తిరిగినప్పుడు ప్రపంచవిషయ జ్ఞానమును, హాకారమువైపున తిరిగినప్పుడు నిర్విషయజ్ఞానమును కలుగును. ఈమూఁడే నాదబిందుకళలు. ఈహాంస ప్రకృతిమయమైన ప్రపంచజ్ఞానమును శివమయమైన పరబ్రహ్మజ్ఞానమును అనెడు రెండు ఱెక్కలతో చిద్బిందురూపమున సకలప్రాణులయొక్క సహస్రారకమలములయందు సంచరించుచుండును.

☞ హంసవిషయము బ్రహ్మవిద్యయందు విశదముగ వ్రాయఁబడెను.

<u>కుంభకస్థానము</u>:— పూరించుట = ప్రాణవాయువును మూలాధారమునుండి బ్రహ్మరంధ్రపర్యంతము సుషుమ్నా నాళద్వారముగ నుత్థాపనము చేయుట:— దీనినే కుండలిని పెకళించుటయనియుఁ జెప్పుదురు. రేచించుట = బ్రహ్మరంధ్ర పర్యంతము పూరించినవాయువును మఱలసుషుమ్నానాళ ద్వారముగ మూలాధారమునకుఁ జేర్చుట. కుంభించుట = పూరించినవాయువును కొన్నినిముషములు రెండుముక్కులుమూసి రేచించకుండ బ్రహ్మరంధ్రమందు అనఁగా కపాలకుహరమందు నిలుపుట. ఈ ప్రకారము కుంభకమునకు స్థానము గనుక కపాలకుహరమే కుంభకస్థానమని తెలియునది.

3. సీ॥ ప్రణవకుండలిశిరోన్మనిమండలంబున
మండలత్రయమును మాటుపఱచి
మండలత్రయమున మాటుపడున్నట్టి
ఓమాక్షరత్రయం బనువు దెలిసి

ఔమాక్షరత్రయం బనువుదెలిసినచోట
నంగలింగజ్ఞాన సంగమెఱిఁగి
యంగలింగజ్ఞాన సంగస్థలంబున
నలబిందుపంచకం బైక్యపఱచి
పరచిదానందషట్కోశ పద్మమందు
మందిరాంతరచిత్కళా మండలమున
కంజజానందమణి తేజ కందమునను
పదులనైదింటశోభిల్లు బ్రహ్మబిలము.

టీ॥ ప్రణవకుండలి శిరోన్నిమండలంబునన్ = ప్రణవరూపమైన కుండలియొక్క అగ్రభాగమునందలి ఉన్నస్థానమునందు అనఁగా సుషుమ్నయొక్క అగ్రభాగమునందు, మండలత్రయమున్ = చంద్రసూర్యాగ్ని మండలములమూఁడింటిని, మాటుపఱచి=మాటుపడునట్లుచేసి— కప్పివేసి, మండలత్రయమునన్ = ఆమూఁడుమండలములయందును, మాటుపడి=మఱుఁగుపడి, ఉన్నట్టి= ఉన్నటువంటి, ఔమాక్షరత్రయమ్ = అకారఉకార మకారములు మూఁడింటిని, అనువుదెలిసి = చక్కఁగాఁ దెలిసికొని, ఔమాక్షరత్రయంబనువు దెలిసినచోటన్ = అకారఉకార

మకారములనెడి మూఁడక్షరముల లక్ష్యార్థ భావార్థ అనుభవార్థములను జక్కఁగాఁ దెలిసికొనినస్థలమందు, అంగలింగజ్ఞాన సంగమోళ్ళఁగి=శివేశ్వరైక్యానుసంధానముఁ దెలిసికొని, అంగలింగజ్ఞానసంగస్థలంబునన్=ప్రకృతిపురుషులకునైక్యము పొసఁగినచోట, అలబిందుపంచకంబు=జ్ఞాతమనోబుద్ధి చిత్తాహంకారంబులను, ఐక్యపఱచి=లయింపఁజేసి, పరచిదానందషట్కోశపద్మమందున్=సర్వోత్కృష్టమయిన జ్ఞానానందషట్కోశకమలమునందు, (షట్కోశములు—అన్నమయకోశము, ప్రాణమయకోశము, మనోమయకోశము, విజ్ఞానమయకోశము, ఆనందమయకోశము, హిరణ్మయకోశము.) అనఁగా ఆఱుకోశములతోఁ గూడిన హృదయకమలమునందు, మందిరాంతర చిత్కళామండలమునన్=దేహమనెడి యింటిలోపల చిత్కళామండలమునందు—అనఁగా దహరాకాశమందు, కంజజానందమణితేజకందమునన్=బ్రహ్మానందమనెడిరత్నతేజమునకు మూలస్థానమునందు—బ్రహ్మానందముకలిగెడిచోట, పదులనైదింటన్=పంచాశద్వర్ణాత్మకత్వముచేత, బ్రహ్మబిలము=బ్రహ్మరంధ్రము, శోభిల్లున్=ప్రకాశించును.

తా॥ ప్రణవస్వరూపమైన కుండలియొక్క శిరోభాగమగు ఉన్మనీస్థానమునందు అనఁగా సుషుమ్నయొక్క అగ్రమునందు చంద్రసూర్యాగ్నిమండలముల మూఁడింటిని లీనముచేసి వానిచేఁ గప్పఁబడియున్న అకారఉకార మకారాత్మకమయిన ప్రణవమును చక్కఁగాఁ దెలిసికొని ఆప్రణవముయొక్క లక్ష్యార్థభావార్థ అనుభవార్థములను జక్కఁగాఁ దెలిసికొనిన స్థలమందే జీవపరమాత్మైక్యజ్ఞానమునుబడసి జ్ఞాతమనోబుద్ధి చిత్తాహంకారంబులనెడి బిందుపంచకమును లయింపఁజేసి పరమై చిత్తై యానందమై యొప్పునట్టి అన్నమయ ప్రాణమయ మనోమయ విజ్ఞానమయ ఆనందమయ హిరణ్మయకోశంబులనెడి యాఱుకోశములతోఁ గూడిన దేహరూపమయిన యింటిలోని చిత్కళాసమూహమైనదియు బ్రహ్మానందమనెడి రత్నముయొక్క వెలుఁగునకు మూలస్థానమయి యొప్పునట్టి బ్రహ్మస్థానమందు పంచాశద్వర్ణాత్మకత్వముచేత బ్రహ్మారంధ్రము వెలుఁగొందునని తాత్పర్యము.

☞ షట్కోశములు:— అన్నమయకోశము=అన్నమువలనఁబుట్టి అన్నమువలననేవృద్ధిఁబొంది శుక్లశోణితములవలనఁగలిగిన ఉండుట పుట్టుట పెరుగుట మాఱుట చిక్కుట నశించుట యనునాఱుభావవికారములు గలదై స్తంభమువలె స్థూలమై ప్రత్యక్షముగ కరచరణాద్యవయవములతోను త్వక్చర్మమాంస రుధిరమేదోస్థి మజ్జలనెడు సప్తధాతువులతోను గూడినదై సమస్తప్రాణికోటికి కనబడెడి స్థూలశరీరమే అన్నమయకోశము. ప్రాణమయకోశము= సమానవ్యానోదాన ప్రాణఅపానంబు లనెడుపంచప్రాణంబులు వాక్పాణిపాదపాయూపస్థలనెడు కర్మేంద్రియంబులు నాగకూర్మకృకరదేవదత్త ధనుంజయులనెడు ఉపవాయువులునుగూడి ప్రాణమయకోశమనంబడు. మనోమయకోశము=మనస్సు, శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వాఘ్రాణేంద్రియములైదును జేరి మనోమయకోశమగును. మఱియు హంసస్వరూపంబగు ప్రాణవాయువునందు మనసునిల్వగాను మనోమయకోశమగును. విజ్ఞానమయకోశము = ఆమనస్సుచేత జ్ఞానమెఱిఁగి ధ్యానమననాది వృత్తికలిగినప్పుడే విజ్ఞానమయకోశము. బుద్ధియును శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వా

ఘ్రాణంబులనెడు జ్ఞానేంద్రియంబులైదునుగూడి . విజ్ఞానమయకోశము. ఆనందమయకోశము=అజ్ఞానమందు పరమానందమునుపొందినాను అనెడిదియె ఆనందమయకోశము. మలినసత్వరజస్తమోగుణాత్మకమైన యవిద్యయే ఆనందమయకోశము. ప్రియ మోద ప్రమోదము అనెడు వృత్తులతోఁగూడిన యజ్ఞానమే ప్రధానముగాఁగల యంతఃకరణమే ఆనందమయకోశము. హిరణ్మయకోశము=ఈపైనఁజెప్పఁబడిన పంచకోశములకుపైగా హిరణ్మయకోశముండును. ఆకోశముయొక్క నాశనమప్పుడు నామరూపక్రియారహితమును ఆవరణరహితమును అగు అచలపరిపూర్ణమే నిలిచియుండును.

ఉన్మని:—ఆజ్ఞాచక్రమునకుఁబైన నొకయంగుళమువఱకు శక్తియని దానిపైన మూఁడంగుళములవఱకు వ్యాపినియని ఆవల నాలుగంగుళములదాఁక సమనయని ఆమీఁద నాలుగంగుళములవఱకు ఉన్మనియనియు సుషుమ్నకుఁబేరులు. కావున సుషుమ్నయొక్క అగ్రభాగమునకే ఉన్మనియని చెప్పెదరు. కపాలకుహరమందలి పైభాగమని తెలియునది.

ఈ మాత్రాక్షరత్రయము=అ+ఉ+మ్=ఓం=ప్రణవము. ప్రణవము అక్షరత్రయంబై నాదబిందుకళాత్మకంబై సృష్టిస్థితిలయకారణభూతంబై యుండు. అకారము నాదము స్థూలదేహము ; ఉకారము బిందువు సూక్ష్మదేహము ; మకారము కళ కారణదేహము ; ఓంకారము అర్ధమాత్రక మహాకారణదేహము ; ప్రణవము అవాఙ్మానసగోచరము. ఈవిషయము బ్రహ్మవిద్యయందు తేటతెల్లముగ వ్రాయఁబడెను.

4. సీ॥ కదలకయాధార కమలంబులోనున్న
భుజగకన్యకలేపి పొడలఁదీర్చి
సమమైనమలకలఁ జక్కఁగాసవరించి
షణ్మండలంబుల సంధిఁబటిచి
పరిచితషట్చక్ర పద్మాంతములయందుఁ
బరిపూర్ణబిందువుల్ పరఁగనుంచి
ప్రాణవాయుసాన పటుకళాసంపూర్ణ
ఘంటానినాదంబు కలియఁదెలిసి
తెలివి ధ్రువమండలంబునఁ దేటపడఁగ
పడగలాతింటఁబవనంబు ప్రణవనాద

సాదపరిపూర్ణచిత్కళా నందమగుచుఁ
బమల నైదింటశోభిల్లు బ్రహ్మబిలము.

టీ॥ కదలక=చలింపక, ఆధారకమలంబున్=మూలాధార చక్రమునందు, ఉన్న భుజగకన్యకన్=ఉండునట్టి నాగకన్యకను— అనఁగా సుషుమ్నను, లేపి=ఊర్ధ్వము నకువ్యాపింపజేసి, పొదలన్=వర్ధిల్లునట్లు, తీర్చి=తీరుమానించిసరిగా నుంచి—అనఁగా సుషుమ్ననునిదుర లేపి కుండలిని బెకళించియనిభావము, సమము=ఎచ్చుతక్కువలు లేనిది, ఐనమలకలన్=అయినట్టివంకరలు—అనఁగా దేహము యొక్కవంకరలు, చక్కఁగాన్=బాగుగా, సవరించి=దిద్ది, షణ్మండలంబులన్=మూలాధార స్వాధిష్ఠాన మణిపూరక అనాహత విశుద్ధ ఆజ్ఞేయంబులనెడియాఱుచక్రములుండుతావులను, సంధిఁబఱిచి=సరిపెట్టి—అనఁగా శరీరము వంకరలేకుండ నిలిపి నిక్కి కూర్చొని, పరిచిత షట్చక్రపద్మాంతములయందున్=అట్లుసరిచేసిన పద్మాకారములయిన మూలాధార స్వాధిష్ఠాన మణిపూరక అనాహత విశుద్ధ ఆజ్ఞేయంబులను నాఱుచక్రములందు, పరిపూర్ణబిందువుల్=కొఱంతలేని నీటిబొట్లవలె స్వచ్ఛమయిన

మనస్సును, పరగన్=అన్నిటను వ్యాపించునట్లుగా, ఉంచి = నిలిపి, ప్రాణవాయుస్థానపటు కళాసంపూర్ణఘంటానినాదంబున్ — ప్రాణవాయుస్థాన = ప్రాణవాయువుయొక్క, పటుకళా = విశేషకళచేతను, సంపూర్ణ = నిండినటువంటి ఘంటానినాదంబున్ = యోగఘంటానాదమును, కలియన్ = కలిసికొనఁగా, తెలిసి = తెలివినొంది—అనఁగా యోగఘంటానాదమునువిని, తెలివి = జ్ఞాత— అనఁగా శుద్ధమనస్సు, ధ్రువమండలంబునన్ = త్రికూటస్థానమునందు— అనఁగా దహరాకాశమందు, తేటపడగన్=స్పష్టముగాఁదెలియునటుల, పడగలాఱింటన్ =ఆఱురంధ్రముల యందును— అనఁగా నేత్ర శ్రోత్ర ఘ్రాణరంధ్రము లాఱింటియందును, పవనంబు = వాయువుతో, ప్రణవనాద = ప్రణవనాదమునుగూర్చి, నాదపరిపూర్ణ చిత్కళానందము = నాదము బిందువు కళలవలన కలిగిన ఆనందము, అగుచున్ = కలదియగుచు పదుల నైదింటన్ = ఐయిదుపదుల తో అనఁగా పంచాశద్వర్ణరూపమయిన పరబ్రహ్మముతో, బ్రహ్మబిలము=బ్రహ్మరంధ్రము, శోభిల్లున్ =ప్రకాశించును.

తా॥ మూలాధారకమలమునందు కదలకయున్న కుండలినీశక్తిని నిదురలేపి మీఁదికి వ్యాపించి వర్ధిల్లునట్లుచేసి దేహమును వంకరలులేక సరిగానుండునట్లు నిక్కచక్కఁగా కూర్చొని మూలాధార స్వాధిష్ఠాన మణిపూరక అనాహత విశుద్ధ ఆజ్ఞేయంబులను చక్రముల నెలవులు చక్కఁబఱచి యభ్యాసముచేయఁబడిన మనస్సును ఆచక్రములాయంటను వ్యాపించునట్లునిలిపి ప్రాణవాయువుయొక్క నిండుకొన్న కళలతో యోగ ఘంటానాదమును గూర్చి దానివలని తెలివిని అనఁగా చిత్ప్రకాశమును పొంది ఆచిత్ప్రకాశము త్రికూటస్థానమునందు స్పష్టముగాఁ దేటపడునట్లు నేత్ర శ్రోత్ర ఘ్రాణరంధ్రములయందును బ్రహ్మనాదమును గూర్చి నాదబిందుకళలవలన కలిగిన యానందము కలదియగుచు పంచాశద్వర్ణాత్మక పరబ్రహ్మముతోఁడఁ గూడి బ్రహ్మరంధ్రము వెలుఁగుచుండును అని తాత్పర్యము.

[illegible] భుజగకన్యక=నాగకన్యక, సుషుమ్న సర్పాకారముగానున్నందున వెన్నుపామని చెప్పుదురు.

షట్చక్రములు:—వీణాకుతంతులవలె సీవీణాదండము నకు గుదస్థానమునుండి కపాలమువఱకు నొకటిమీఁద నొకటిగా మూలాధారము స్వాధిష్ఠానము మణిపూరకము అనాహతము విశుద్ధము ఆజ్ఞేయము సహస్రారము ననెడు సప్తచక్రంబులుగలవు. అందు మొదటియాఱును షట్కమలములని యెన్నఁబడును. సుషుమ్నానాడి ఈయాఱు కమలములగుండ సంచరించును గనుక నీయాఱుకమలము లకును సుషుమ్నానాళమందలినాడులతో సంబంధము గలదు. అనుభవమున నీవిషయము యోగులకుఁ జక్కఁ గాఁ దెలియును. మూలాధారాదికమలములు కుండలినీ శక్తిని నిదురలేపి వికశించి చూచినయెడల అనుభవము నకు గోచరమగును. మూలాధారచక్రముయొక్క అగ్ర కోణమందు అనఁగా మధ్యను కుండలినీశక్తి యుండును. మూలాధారమునకు అధోకుండలియనియు భ్రూమధ్యము నకు ఊర్ధ్వకుండలియనియు చెప్పుదురు. విషయలోలు రయియుండు జనులందరికి మూలాధారమందు కుండలినీ శక్తియొక్క తలయు భ్రూమధ్యమందుఁ దోఁకయు నుండు ను. మనస్సు అధోముఖవ్యాప్తిపై యుండును. విజ్ఞానము

గలవారికి భ్రూమధ్యమందు కుండలినీశక్తియొక్కః తలయు మూలాధారమందుఁ దోఁకయు నుండును. ఈకుండలినే సర్పాకారమనియు నాగకన్యకయనియుఁ జెప్పుదురు.

1. మూలాధారము:— స్థూలశరీరంబునందు గుదస్థానముకంటె రెండంగుళంబుల మీఁదను లింగస్థానముకంటె రెండంగుళంబుల క్రిందను అగ్రకోణము అధోముఖముగాఁగల మూఁడుకోణంబులతో శరీరమునకు మధ్యను మూలాధారచక్రమున్నది. అందు నాలుఁగుదళములుగల కమలముండును. వ శ ష స అనెడు నాలుగునుబీజములు. ఈకమలమున కధిపతియగు గణపతికి అజపాగాయత్రీ మంత్రజపమున 600 హంసలు సమర్పింపఁబడును. ఇదిపృథివికి స్థానముగాన దీనికిని ముక్కునకును సంబంధము. ఇదిమలవిసర్జనకుఁ గారణము.

2. స్వాధిష్ఠానము:—మూత్రద్వారమందు ఆఱుదళములుగల కమలముండును. బ భ మ య ర ల అనెడునాఱునుబీజములు. ఈకమలమున కధిపతియగు సరస్వతితోఁ గూడియుండు బ్రహ్మకు అజపాగాయత్రీమంత్రజపమున 6000 హంసలు సమర్పింపఁబడును. ఇది జలమునకు స్థాన

ముగాన దీనికిని నాలుకకును సంబంధము. ఇది మూత్ర విసర్జనకు శుక్ల శోణితముల విసర్జనకును గారణము.

3. మణిపూరకము:—నాభియందు బదిదళములుగల కమలముండును. డ ఢ ణ త థ ద ధ న ప ఫ అనెడుపది యును బీజములు. ఈకమలమున కధిపతియగు లక్ష్మితోఁ గూడియుండు విష్ణునకు అజపాగాయత్రీమంత్రజపమున 6000 హంసలు సమర్పింపఁబడును. ఇది అగ్నికిస్థానము గాన దీనిక్కిని గన్నులకును సంబంధము. ఇందలి యగ్ని భుజించినసమస్తపదార్థములను జీర్ణముచేయును. ఇదియె చిత్తమునకు స్థానము.

4. అనాహతము:—వక్షుస్థలమందు ఱొమ్మెముకకును పీణాదండమునకును మధ్యనుండెడిహృత్పద్మము. ఇది పం్రండుదళములుగలకమలము. క ఖ గ ఘ ఙ చ ఛ జ ఝ ఞ ట ఠ అనెడుపంౖడ్రెండునుబీజములు. ఈకమలమున కధి పతియగు పార్వతితోఁ గూడియుండు రుద్రునకు అజపా గాయత్రీమంత్రజపమున 6000 హంసలు సమర్పింపఁబడు ను. ఇది వాయువునకుస్థానముగాన దీనికిని త్వగింద్రియము నకును సంబంధము. ఇదియె ప్రాణవాయుసంచారము

నకును అహంకారమునకును స్థానము. ఈచక్రమందుఁ గొట్టఁబడకయే దశవిధప్రణవనాదములు మ్రోగుచుండును గనుక అనాహతచక్రమని చెప్పఁబడుచున్నది. ఈనాదానుభవము యోగాభ్యాసముగలవారికే తెలియును. నాదమనఁగా మూలాధారమునుండి హృదయమునఁ బుట్టిన సంగీతధ్వని. కుండలీయోగముచేత నాదబ్రహ్మమును లేపి యానందమును జెందవలయును.

5. విశుద్ధము:— కంఠస్థానమందుఁ బదియాఱుదళములుగల కమలముండును అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఏ ఐ ఓ ఔ అం అః అనెడిపదునాఱునుబీజములు. ఈకమలమున కధిపతియగు నీశ్వరునకు నజపాగాయత్రీమంత్రజపమున 1000 హంసలు సమర్పింపఁబడును. ఇది యాకాశాంశము గానఁ జెవులతో సంబంధము కలిగియుండును. ఇదియె మనస్సునకు స్థానము. సమస్తభూతములయందుండెడి యాత్మస్వరూపమే కృష్ణుఁడనియు నాకృష్ణుఁడు సహస్రారకమలమందుండుననియు విశుద్ధచక్రంబునందలి పదియాఱుదళంబులను వీక్షించుచుండుననియు నీపదియాఱుదళంబులే పదియాఱువేల గోపికలనియు నెఱుఁగవలననే

కృష్ణుఁడు గోపికలతోఁ బొందెననియు నాకృష్ణుఁడస్ఖలిత బ్రహ్మచారియనియు సదోపవాసియనియుఁ జెప్పుదురు.

6. ఆజ్ఞాచక్రము.— భ్రూమధ్య మందు రెండుదళములు గల కమలముండును. హం క్షం యనునవి బీజములు. ఈ కమలమున కధిపతియగు సదాశివునకు నజపాగాయత్రీ మంత్రజపమున 1000 హంసలు సమర్పింపఁబడును. ఇది బుద్ధికి స్థానము. మనస్సునకుఁ గంఠము స్థానమైనను సకలేంద్రియవ్యాపారములఁ జేయుటయందు ఆజ్ఞాచక్రమునకు వచ్చును గనుక మనసునకు విషయములగు సంకల్పవికల్పములే యీచక్రమునకు దళములని చెప్పఁబడెను. మొదటి యైదుచక్రములయందు హఠయోగులు క్రమక్రమముగ మనసు నిలిపి వాయునిరోధముఁ జేసి అభ్యసించెదరు. రాజయోగులు ఆజ్ఞాసహస్రార చక్రములయందే అభ్యాసముచేసెదరు. ఇదియే ముక్తికాంతకు స్థానము. ఇచ్చటి ముక్తికాంత లేక జ్ఞానకాంతతో సంయోగమే జీవన్ముక్తి. ఇదియే జీవేశ్వరైక్యము. దీనినే త్రినేత్రమనియుఁ జెప్పుదురు.

☞ ఈషట్చక్రములయందలి యేబదిబీజములతో సహస్రారమునకు సంబంధముండుటనుబట్టి బ్రహ్మబిలము పదులనైదింట శోభిల్లునని తెలియవలయును.

సహస్రారము:— ఈకమల మాజ్ఞాచక్రమునకుమీఁదుగఁ గపాలకుహరమందుండును. ఈకమలమున కెనిమిది దళములుగలవు. ఒక్కొక్కదళమునందు 125 రేకులు. అట్లుకమలమునకు 1000 రేకులుకలిగియుండును. ఈచక్రాధిపతియగు పరమాత్మకు అజపాగాయత్రీమంత్రజపమున 1000 హంసలు సమర్పింపఁబడును. ఎనిమిదిదళములుకలిగి యుండుటచేత నష్టదళపద్మమనియు 1000 రేకులుగలిగి యుండుటచేత సహస్రారమనియుఁ జెప్పఁబడును.

Note:— ఈయెనిమిది దళములందు ఎనిమిదివృత్తులు కలవు. ఆవృత్తులనుబట్టియే యెనిమిదిదళములని చెప్పఁబడును.

సహస్రారకమలమునుగూర్చి విశదముగ బ్రహ్మవిద్యయందు వ్రాయఁబడెను.

5. సీ॥ కరతలంబుననున్న ఘనమిష్టలింగంబు
నయనస్థలంబున ననువుపటిచి

నయనస్థలంబున నలరుసత్ప్రాణంబు
హృదయస్థలంబునఁ గుదురుపఱిచి
హృదయస్థలంబునఁ బొదలుసద్భావంబు
మంత్రస్థలంబున మరులుకొలిపి
మంత్రస్థలంబున మరులొందుచిద్బిందు
కూటత్రయంబునఁ బాటుపఱిచి
పాటుకూటత్రయంబునఁ బ్రణవతేజ
తేజస్తేజోలయవ్యాప్తి తేజమర్మ
మర్మమర్మాదిమర్మమై మర్మమగుచుఁ
బయలనైదింటశోభిల్లు బ్రహ్మబిలము.

టీ॥ కరతలంబునన్ = అఱచేతియందు, ఉన్న ఘనము = ఉండునట్టిపెద్దదయిన, ఇష్టలింగంబు = మాయను, — అనఁగా దనయఱచేతనుండునట్టి పదార్థమువలెఁ గన్నులయెదుటఁ గనఁబడుచుండియుఁ గానరానిదయిన ప్రకృతిని అనఁగా మనస్సును, నయనస్థలంబునన్ = దృక్స్థానమునందు, అనువుపఱిచి = పొందుపఱిచి అనఁగా పొందించి, నయనస్థలంబునన్ = కంటితావునందు అనఁగా చూపునందు, అలరు = ఒప్పుచున్నట్టి, సత్ప్రాణంబున్ = ప్రాణవాయువును,

హృదయస్థలంబునన్ =హృదయాకాశమందు, కుదురుపఱి
చి=చలింపకుండునట్లునిలిపి, హృదయస్థలంబునన్ =హృద
యాకాశస్థానమునందు — చిదాకాశమునందు, పొదలు=
వర్ధిల్లుచున్న, సద్భావంబున్ = మంచి యభిప్రాయమును
అనఁగా బ్రహ్మజ్ఞానమును, మంత్రస్థలంబునన్ = మననస్థా
నమునందు, మరులుకొలిపి=అలవాటుపఱిచి, మంత్రస్థలం
బునన్ =మననమునకుఁజోటయిన యారహస్యస్థానమునం
దు, మరులొందుచిక్కించున్ =అలవాటుపడిన చిదాకాశ
మును, కూటత్రయంబునన్ =త్రికూటస్థానమునందు, పాటు
పఱిచి=పొందుపడునటుజేసి, పాటుకూటత్రయంబునన్ =
అట్లు చిదాకాశమువలనఁ బొందుపడిన త్రికూటస్థానమునం
దు,ప్రణవతేజ=ప్రణవరూపమయిన పరబ్రహ్మముయొక్క
తేజ=తేజస్సుతో, తేజోలయవ్యాప్తిన్ =ఇతర తేజములు
లయించునట్టివ్యాపనముయొక్క, తేజ = వెలుఁగువైన,
మర్మమర్మ=మిక్కిలిరహస్యమైన,మర్మాదిమర్మము=రహ
స్యములకెల్ల మొదటిరహస్యము, అగుచున్ = అవుచును,
పదులనైదింటన్ = పంచాశద్వర్ణాత్మకత్వముచేత, బ్రహ్మ
బిలము = బ్రహ్మరంధ్రము, శోభిల్లున్ = ప్రకాశించును.

తా॥ దృశ్యపదార్థములవలనఁ బ్రత్యక్షముగాఁదోఁచు చుండియుఁగన్నులకుఁ గానరానిదైన ప్రకృతిని దృక్కునందుఁగూర్చి యట్లు ప్రకృతినిగనుఁగొన్నదృక్కునందాం జేసి ప్రాణవాయువును హృదయాకాశమునందుఁ జేర్చి హృదయమునందు వర్ధిల్లుచున్న బ్రహ్మజ్ఞానమును మనన మునసఁబాటుపఱిచి మననమువలననలవాటుపడిన చిత్తు ను త్రికూటమునందుఁ బొందించి యందుబొందిన ప్రణవ తేజముయున్న పరబ్రహ్మతేజమునం దితర తేజములన్నిటిని లయింపఁజేసి యట్టిసర్వతేజోలయస్థానమైన యేకాంత స్థానమునకు ముఖ్యస్థానమగుచుఁ బంచాశద్వర్ణాత్మకత్వ ముచేత బ్రహ్మరంధ్రము శోభిల్లుచుండునని తాత్పర్యము.

6. సీ॥ ఆధారమధ్యస్థ మాక్షేయకర్ణికా
నిటలభ్రూమధ్యాబ్ధి నీరజముల
ప్రథమసమోపేత పంచమార్గవయుక్త
శక్తినాధారసం యుక్తమగుచు
రవిబ్రహ్మబీజముల్ రంజిల్లికవగూడి
కూటాక్షరస్థాన కోటరమున

నాదిస్వరూపేత జీవాదిసంయుక్త
భువనైకకర్ణికా బుద్బుదమున
దమనషడ్వర్గపదత ప్త తపనకుంభ
కుంభకాధారసంధాన కువలయమున
యమునగంగలు కవగూడి యేకమగుచు
పదులనైదింటశోభిల్లు బ్రహ్మబిలము.

టీ॥ బ్రహ్మబిలము=బ్రహ్మరంధ్రము ఆధారమధ్యస్థము=మూలాధారముయొక్క మధ్యయందున్నదై అనఁగా మూలాధారమువఱకును వ్యాపించినదై, ఆజ్ఞేయకర్ణికాటల భ్రూమధ్యాబ్జసీరజములఁ =ఆజ్ఞాచక్రమనియెడు రెండుదళములు గలవియును ఫాలభాగమునకును కనుబొమలనడిమిప్రదేశమునకును మధ్యయందున్నట్టి జ్ఞానసముద్రమునందలి పద్మములయందు అనఁగా భ్రూమధ్యమునందలి రెండుదళములుగల యాజ్ఞాచక్రమనియెడు పద్మమునందు, ప్రపంచమనమోపేతపంచమార్ణవయుక్తశక్తిఁ =మొదలినుండినసమముగాఁజేరియున్న యైదుసముద్రములతోఁ గూడియున్న సామర్థ్యముచేత అనఁగా ఎఱుపు తెలుపు నలుపు సుసలము యింద్రనీలము అను పంచరంగులయొక్క సామర్థ్య

ముచేత ఆధారసంయుక్తము= మూలాధారచక్రముతోఁ
గూడినది, అగుచున్=ఆయినదగుచు, రవిబ్రహ్మబీజముల్
=సూర్యునియొక్కయును బ్రహ్మయొక్కయును బీజముల
చేత (అనఁగా హకారసకారములతో) రంజిల్లి=ప్రకాశిం
చి, కూటాక్షరస్థానకోటరమునన్=వశింపని దహరాకాశ
గుహయందు, కనఁగూడి=జంటఁగా జేరి, ఆదిస్వరూపేత
శివనాదిసంయుక్తభువనైక కర్ణికాబుద్బుదమునన్=తోలు
తిత్తిరూపమునఁ గూడియున్న జీవజంతువులతోఁ గూడి
నదియును నీటిబుగ్గవంటిదియును ఆయిన లోకమనియెడు
కర్ణికయందు, దమనషడ్వర్గ పదలిప్త తపనకుంభకుంభకా
ధారసంధాన కువలయమునన్=సమ దమ ఉపరతి తితిక్షు
శ్రద్ధసమాధానములను నాలుస్థానములచేతను దపింపఁజే
యఁబడినదియును శాతకుంభమువంటిదియును కుంభకా
ధారములను జేర్పఁదగినస్థానమగు పృథివియందు, యమున
గంగలు=ఇడాపింగళలు, కవగూడి=జంటగాఁ జేరి, ఏకమ్
=ఒక్కటిగా, అగుచున్=అయినదగుచు, పదులనైదింటన్
=పంచాశద్వర్ణములచేత, శోభిల్లున్=ప్రకాశించును.

తా॥ బ్రహ్మరంధ్రము మూలాధారమువఱకును వ్యాపించినదై ఆజ్ఞాచక్రమనియెడు కర్ణికగలదియును ఫాలభాగమునకును కనుబొమలనడిమిప్రదేశమునకును మధ్యయందుండునట్టిజ్ఞానసముద్రమునందలి పద్మమునందు సమముగాఁజేరియున్న పంచరంగులయొక్క సామర్థ్యముచేత మూలాధారచక్రముతోఁ గూడినదగుచు, హకార సకారములతో ప్రకాశించి నశింపని దహరాకాశగుహయందు జంటగాఁజేరి తొలుతటిరూపముతోఁ గూడియున్న జీవజంతువులతోఁ గూడినదియును సెటిబుగ్గవంటిదియును అయిన లోకమనియెడు కర్ణికయందు శమ దమ ఉపరతి తితిక్ష శ్రద్ధ సమాధానములను నాల్గింటియొక్క సంపత్తి గలిగి శాతకుంభమువంటిదియును కుంభకాధారములను జేర్చఁదగినస్థానమందు యిడాపింగళలు జంటగాఁజేరి యేకమగుచు పంచాశద్వర్ణములచేత ప్రకాశించును అని తా॥

7. సీ॥ సకలమాత్రాధార సహజస్వరూపమౌ
బిందువుకుండలై బెరసియుండు
సకలనిష్కళరూప శాంభవీబింబమౌ
బిందువుకుండలై బెరసియుండు

• సకలకోశములోని సహజహంసాంతమౌ
బిందుపుకుండలై బెరసియుండు
సకలజీవాధార సంధానకందమౌ
బిందుపుకుండలై బెరసియుండు
బెరసిబిందూర్ధ్వకర్ణికా భేద్యగతుల
గతులగోరక్తవర్ణంబు కంబుజాల
జాలసూర్యమరీచిస్థ జాతమగుచు
పథులనై దింటశోభిల్లు బ్రహ్మబిలము.

టీ॥ సకలమంత్రాధారసహజస్వరూపమౌ = సమస్తమైనమంత్రములకును ఆధారమే సహజస్వరూపముగాఁగల, బిందుపు=పరిపూర్ణము, కుండలై =సుషుమ్నమై, బెరసి= ప్రకాశించి,ఉండుః = ఉండును, సకలనిష్కళరూప శాంభవీబింబమౌ=సమస్తమందును నిష్కళరూపముగల మూలప్రకృతియొక్క యాకారమగు, బిందుపు= పరిపూర్ణము:—కళలతోఁగూడినప్పుడు మూలప్రకృతియనియు, కళారహితమప్పుడు పరిపూర్ణమనియుఁ బర బ్రహ్మమనియుఁ దెలియునది. కుండలై =సుషుమ్నమై, బెరసియుండుః= ప్రకాశించియుండును. సకలకోశములోని సహజహంసాం

తవహా అన్ని దేహములయందు సహజమగు హంసస్వరూపముయొక్క అగ్రమగు,బిందువు=పరిపూర్ణము, కుండలై =సుషుమ్నమై, బెరసియుండున్ = ప్రకాశించియుండును, సకలజీవాధారసంధానకందవహా బ సమస్తమైనజీవులకు ఆధారమునుకలిగించుటకు సంపవాటిదియగు, బిందువు=పరిపూర్ణము,కుండలై=సుషుమ్నమై, బెరసియుండున్ = ప్రకాశించియుండును, బిందూర్ధ్వకర్ణికాభేద్యగతులన్ = బిందుస్థానమునకు పైనున్నకర్ణికను భేదింపఁదగినరీతులచేతను, బెరసి=ప్రకాశించి, గతులన్=అరీతులచేతను, కంబుజాల =కంఠనాళమందు, గోరతుడువర్ణంబు=ఇంద్రియములను కాపాడునట్టియాకృతి కలదియును, జ్వాలసూర్యమరీచిస్థజాతమగుచున్=పరమాణుస్వరూపమైనది యగుచు,బ్రహ్మబిలము=బ్రహ్మరంధ్రము, పనులనైదింటన్=పంచాశద్వర్ణాత్మకత్వముచేత, శోభిల్లున్=ప్రకాశించును.

తా॥ సకలమంత్రములకును మూలాధారమగుపరిపూర్ణము సుషుమ్నమై ప్రకాశించియుండును. మూలప్రకృతియొక్క కళాకారహితరూపమగు పరిపూర్ణము సుషుమ్నమై వెలయుచుండును. శరీరములయందు సహజముగానుండె

ను హంసస్వరూపమగు పరమాత్మ సుషుమ్నమైయొప్పు చుండును. సమస్తప్రాణులకు మూలాధారమగు పరిపూర్ణము సుషుమ్నమని చెప్పఁబడును. పైగానుండెడి కర్ణికను భేదించి కంఠనాళమందుండి యింద్రియములను కాపాడుచు పరమాణుస్వరూపమై పంచాశద్వర్ణాత్మకత్వము చేత బ్రహ్మరంధ్రము ప్రకాశించును.

జాలసూర్యమరీచిస్థజాతము:—జాలసూర్యమరీచిస్థం యచ్ఛసూక్ష్మతరంగజః తస్యషష్టాష్టమోభాగ స్త్వణురిత్యభిధీయతే। తస్యషష్టాష్టమో భాగః పరమాణుః ప్రకీర్తితః॥ గృహరంధ్రములయందు వ్యాపించినసూర్య కిరణములోఁ దిరుగుచుండెడి సూక్ష్మతమరేణువులో ఆఱవ భాగముగాని యెనిమిదవభాగముగాని అణువగును. అట్టి అణువులో ఆఱవభాగముగాని యెనిమిదవభాగముగాని పరమాణువు. పరమాత్మ అట్టిస్వరూపుఁడని తెలియునది. మఱియును "అణోరణీయాం మహతోమహీయాన్" అను మొదలుగాఁగల శ్రుతులను తెలియునది.

8. సీ॥ బిందూర్ధ్వకుండలై భేద్యమాచిచ్ఛక్తి
యాధారమూలమందమరియుండు

సమరియుండినయట్టి యజ్ఞాష్టదళమధ్య
ప్రణవంబుహంసమై ప్రబలియుండు
ప్రబలియుండినయట్టి పంచార్ణవంబులే
ప్రాసాదచిచ్చంద్ర చంద్రికగును
చంద్రికాహారంబు గలచకోరంబుతా
మనసాదికరనైక మండలాంబు
అంబుజాంతస్థనిటల షట్కాంబుజముల
కంబుజాంబూనదగ్రీవ కందరమున
కందరావాసమైన చిత్కందరమున
పదులనైదింటశోభిల్లు బ్రహ్మబిలము.

టీ॥ బిందూర్ధ్వకుండలై = బిందుస్థానమునకు ఊర్ధ్వ భాగమునందలి సుషుమ్నారూపమై, భేద్యమా=భేదింపం దగినదైన, చిచ్ఛక్తి=చిచ్ఛక్తి, ఆధారమూలమందుం= మూలాధారచక్రమందు, అమరియుండుం=ఒప్పియుండు ను,అమరియుండినయట్టి=చక్కనైయున్న, అజ్ఞాష్టదళమ ధ్యం=పద్మము యొక్క అష్టదళములమధ్యను,ప్రణవంబు= ప్రణవము,హంసమై=హంసస్వరూపమై,ప్రబలియుండుం =అతిశయించియుండును, ప్రబలి=అతిశయించి, యుండిన

యట్టి—ఉన్నటువంటి, పంచార్ణవంబులే=పంచసముద్రములే—అనగా పంచరంగులే, ప్రాసాదచిచ్చంద్రచంద్రిక=ఉపరిభాగమందలి చిత్తు అనియెడు చంద్రునియొక్క ప్రకాశము, అగును=అగును, చంద్రికాహారంబుగలచకోరంబులౌ=వెన్నెలలే యాహారముగాఁగల చక్రవాకపక్షులవలె, మనసాదికరణైకమండలంబు= ఉండెడి మనస్సు మొదలుగాఁగల యింద్రియంబులకు ఆధారస్థానమై, అంబుజాంతస్థ నిటల షట్కాంబుజములన్ =కమలములలో పలశ్రేష్ఠమైన మూలాధార స్వాధిష్ఠాన మణిపూరక అనాహత విశుద్ధ ఆజ్ఞేయంబులను షట్కమలముల చేతను, కంబుజాంబూనద గ్రావకందరమునన్ = కంఠమునందలి బంగారము వంటి సుషుమ్నముగల గుహ చేతను, కందరావాసమైన చిత్కందరమునన్ =గుహాలకు నివాసమగునట్టి ఆత్మగుహ చేతను, పదులనైదింటన్ = పంచాశద్వర్ణముల చేతను, బ్రహ్మబిలము=బ్రహ్మరంధ్రము, శోభిల్లున్ = ప్రకాశించును.

తా॥ బిందుస్థానమునకు ఊర్ధ్వభాగమునందలి సుషుమ్నారూపమై భేదింపఁదగినదైన చిచ్ఛక్తి మూలాధార చక్రమందు చక్కఁగనుండును. పద్మముయొక్క అష్టదళ

ములమధ్యను ప్రణవము హంసస్వరూపమై అతిశయించి యుండును. పంచరంగులే ఉపరిభాగమందలి చిత్తు అనియెడు చంద్రునియొక్క ప్రకాశము అగును. చక్రవాకపక్షుల కువెన్నెలవలె మనస్సు మొదలుగాఁగల యింద్రియంబుల కుసంతోషమును కలుగఁ జేయుస్థానమై, షట్కమలముల చేతను కంఠమునందలి సుషుమ్నముగల గుహచేతను గుహాలశ్లేషమగు ఆత్మగుహచేతను పంచాశద్వర్ణముల చేతను బ్రహ్మరంధ్రము ప్రకాశించును అని తాత్పర్యము.

9. సీ॥ శతపత్రకర్ణికా స్థితస్వర్ణకోశాగ్ర
ముననిమణిదీప్య చిన్నయంబు
చిన్మయానందాఖ్య చిరచిమజ్వలసుధా
కాశేయపరిపూర్ణ కంకణంబు
కంకణాంతరదీప్య కాలానలాభాస
మరుదగ్నిరవిశశి మండలంబు
మండలాష్టకమధ్య మంధానసంచార
మున్మనీచిచ్ఛక్తి యుద్భవంబు
అంబుధరమధ్యనీలాంబ రాబ్జపూర
పూరకాధారసమపూర్ణ పుష్పభూరి

భూరిదళమూలకుంభకాంభోజమధ్య
పదులనైదింటశోభిల్లు బ్రహ్మబిలము.

టీ॥ శతపత్రకర్ణికాస్థితస్వర్ణకోశాగ్రము=నూఱుదళములుగలపద్మముయొక్క దుద్దునందున్న హిరణ్మయకోశముయొక్కయగ్రభాగము, ఉన్మనీమణిదీప్య చిన్మయంబు ఉన్మనీయనుమణిచేత అనఁగా సుషుమ్నచేత ప్రకాశించెడు చిన్మయాకారము, చిన్మయానందాఖ్యచిరచిదుజ్జ్వల సుధాకోశయుపరిపూర్ణకంకణంబు=చిన్మయానందము అనఁగా చిత్తువలనఁగలిగినయానందము అనుపేరుకల అనాదిసంబంధమగు చిత్తు(మాయ) చేత ప్రకాశించుచున్నయమృతము స్రవించెడు కోశయముచేత నిండిన బిందుస్థానము, కంకణాంతరదీప్య కాలానలాభాస మరుదగ్నిరవిశశి మండలంబు=బిందుస్థానముయొక్క మధ్యయందుఁ బ్రకాశించుచున్న కాలాగ్నివలె ప్రకాశించెడు వాయు మండలము అగ్నిమండలము సూర్యమండలము చంద్రమండలములు కలది, మండలాష్టకమధ్య మంథానసంచారము=ఎనిమిదివిధములయిన మండలములయొక్క మధ్యయందు కవ్వమువలెఁ దిరుగుచున్న, ఉన్మనీచిచ్ఛక్తియుద్భవంబు=

ఉన్మనీయనెడు చిచ్ఛక్తియొక్క పుట్టువుకలది, అంబుధర మధ్య=కంటియొక్క మధ్యను, నీలాంబరాబ్జపూర=నల్లని కమలముతో నున్నది,పూరకాధార=పూరించుటకు ఆధారమైనదియును, సమపూర్ణ = సమముగానిండినదియును, పుష్పభూరి=సువర్ణ పుష్పమువంటిదియును,భూరిదళమూల కుంభకాంభోజమధ్య= స్వర్ణదళములయొక్క మొదటకుంభకమును కలిగించునట్టి పద్మమధ్యభాగముకలది అయిన, బ్రహ్మబిలము=బ్రహ్మరంధ్రము, పదులనైదింటన్ =పంచాశద్వర్ణములచేత, శోభిల్లున్=ప్రకాశించును.

తా॥ నూటయిదళములుగల పద్మముయొక్క దుద్దునందున్న హిరణ్మయకోశముయొక్క యగ్రభాగమే సుషుమ్నచేతఁ బ్రకాశించెడి చిన్మయాకారము. చిన్మయాస్పదమగు అనాదిసంబంధమగు మాయచేతఁ బ్రకాశించెడు అమృతమును కలిగించునట్టి కాశేయముచేత నిండిన బిందుస్థానము. ఆబిందుస్థానముయొక్క మధ్యయందుఁ బ్రకాశించుచున్న కాలాగ్నివలెనుండు వాయుమండలము అగ్నిమండలము సూర్యమండలము చంద్రమండలములుకలది. ఎనిమిదివిధములయిన మండలములయొక్క మధ్యయందు

కవ్వమువలెఁ దిరుగుచుండెడి చిచ్ఛక్తియొక్క పుట్టుకకు స్థానమైనది. కంటియొక్క మధ్యను నల్లనికమలముతోను న్నది. పూరించుటకు ఆధారస్థానమైనది. సమముగానిండి నదియును సువర్ణపుష్పమువంటిదియును, స్వర్ణదళముల యొక్క మొదట కుంభకమునుగలిగించునట్టిపద్మమధ్యభా గముకలది అయిన బ్రహ్మరంధ్రము పంచాశద్వర్ణములచే తేఁ బ్రకాశించునని తాత్పర్యము.

10. సీ॥ ప్రణవజ్యోతిస్తంభ ప్రభమధ్యపటలంబు
యున్న చిచ్ఛక్తి యుద్భవంబు
ప్రణవజ్యోతిస్తంభ ప్రభమధ్యపటలంబు
ప్రాసాదచిచ్ఛక్తి ప్రాభవంబు
ప్రణవజ్యోతిస్తంభ ప్రభమధ్యపటలంబు
పరహంససమాసీన పంకజంబు
ప్రణవజ్యోతిస్తంభ ప్రభమధ్యపటలంబు
సకలజీవాధార సంభవంబు
ప్రణవజ్యోతిర్మయప్రభలచే ప్రబలమగుచు
ప్రబలతరమైన ప్రతిఫల ప్రమదమగుచు

ప్రమదసందోహాశివకళా ప్రవిమలముగ
పదములనైదింటశోభిల్లు బ్రహ్మబిలము.

టీ॥ ప్రణవజ్యోతి స్తంభ ప్రభమధ్యపటలంబు=ప్రణవ మనియెడు దీప స్తంభమునందలి కాంతియొక్క మధ్యభాగము, ఉన్మనీచిచ్ఛక్తియుద్భవంబు=ఉన్మనీయనెడుచిచ్ఛక్తి యొక్క పుట్టువునకుస్థానము. ప్రణవజ్యోతి స్తంభ ప్రభమధ్యపటలంబు = ప్రణవమనియెడు దీప స్తంభమునందలి కాంతియొక్క మధ్యభాగము, ప్రాసాదచిచ్ఛక్తి ప్రాభవంబు=మేడయందుండెడి చిచ్ఛక్తియొక్క మహిమకలది, ప్రణవజ్యోతి స్తంభ ప్రభమధ్యపటలంబు = ప్రణవమనియెడు దీప స్తంభమునందలి కాంతియొక్క మధ్యభాగము, పరహంసమాసీనపంకజంబు=పరమును దెలుపునట్టిహంస స్వరూపము నివసించెడు కమలము, ప్రణవజ్యోతి స్తంభప్రభ మధ్యపటలంబు = ప్రణవమనియెడు దీప స్తంభమునందలి కాంతియొక్క మధ్యభాగము, సకలజీవాధారసంభవంబు= సమస్తమగు జీవులయొక్కయును పుట్టుకకు ఆధారము, ప్రణవజ్యోతిర్మయప్రభలచే = ప్రణవమనియెడు జ్యోతిర్మయములయిన కాంతులచేతను, ప్రబలము=అధికమైనది,

అగుచున్ = అయినదగుచు, ప్రబలతరము = మిగులనధికము, ఐనప్రతిఫలప్రమదము = అయినట్టి ప్రతిఫలముచేత సంతోషించినది, అగుచున్ = అయినదగుచు, ప్రమదసందోహశివకళాప్రవిమలముగన్ = అధికములయిన సంతోషసముదాయమునుకలిగించునట్టిశివకళచేత నిర్మలమైనదిగానగుచు, బ్రహ్మబిలము = బ్రహ్మరంధ్రము, పదములనైదింటన్ = పంచాశద్వర్ణములచేత, శోభిల్లున్ = ప్రకాశించును.

తా॥ ప్రణవమనియెడు దీపస్తంభమునందలి కాంతియొక్క మధ్యభాగమే ఉన్మనీయనెడు చిచ్ఛక్తిపుట్టువునకు స్థానము. అదియే ప్రాసాదచిచ్ఛక్తియొక్క మహిమకలది. అచ్చటనే పరమునుదెలుపునట్టి హంసస్వరూపము నివసించెడు కమలము. మఱియును సమస్తమగు జీవులయొక్కయును పుట్టుకకు అదియే ఆధారము. ప్రణవమనియెడు జ్యోతిర్మయములయిన కాంతులచేతను అధికమైనదగుచు ప్రతిఫలముచేత సంతోషించినదగుచు అధికములయిన సంతోషసముదాయమును కలిగించునట్టి శివకళచేత నిర్మలమయినదిగానగుచు బ్రహ్మరంధ్రము పంచాశద్వర్ణముల చేత ప్రకాశించునని తాత్పర్యము.

చూర్ణిక.

శ్రీమదఖండ సచ్చిదానంద నిత్య పరిపూర్ణ దహరాకాశసూక్ష్మరంధ్రాంతర్గతవిహరణచిద్గంగాగర్భసంభూత చిన్నీరజకర్ణికాకుహరజనితే। హంసాక్షరసమూహితే॥ ౧

శాంభవీబింబసంభూత చిద్బిందు సింధు వీచీ సముజ్జనిత డిండీరఖండాగ్ర పరమసుఖాసనాసీన హంసముఖనిశ్వాసప్రణవకుండలీ ముఖమండల మండితహృదయపుండరీకాఖండలే। సోమసూర్యాగ్నిమండలే॥ ౨

ఏతదూర్ధ్వ బ్రహ్మరంధ్రస్థానాగ్ని సూర్యచంద్ర జ్యోతిర్మండలాంతర్గతాసంఖ్యాతసహస్రగణారోహణాక్షర సహస్రదళపద్మకర్ణికావిలీనమానే। అపరిమితవిమానే॥ ౩

ఆధార స్వాధిష్ఠాన మణిపూర కానాహత విశుద్ధాజ్ఞేయ పశ్చిమాపరసోమ సూరాగ్న్యాత్మాకాశ వాయ్వగ్ని సలిలపృథివ్యాది బిందు ధాతుక్షేత్ర సూత్ర కళావిద్యా పరిపూర్ణాత్మేశ్వర సుసంయోగమానే విద్వజ్జన సమీచీనే॥

పీతశ్వేతరక్తహరితసీలకర్బురవిరజ విశ్వవ్యాప్తసునీల
తోయద విద్యుల్లేఖేవభాస్వర ప్రాణాపానసమానాదిపరి
కిరణ వ్యానోద్యానపీఠే।పశ్యల్లలాటే॥ ౫

చిన్మయానంద మన్మనోంబుజోన్మనీ మణిమందిరానం
దకందళసమాకీర్ణ తత్సౌవర్ణగర్భ చింతామణీమంటప స
హస్రస్థూణసహస్రకింజల్కమానే। జగద్యోతమానే ౬

భ్రూకుటీకుటిల నిటల శుద్ధస్ఫటిక ఘటిత పటుతర నవ
రత్న శయ్యాసమాసీన చటులచిద్బిందు పీఠస్థిత శాంభవీ
చరణ సంఘృష్టమునికోటి కిరీట పతక నవరత్న రంగవల్లీ
సుశోభనాగారే। సంతతహృదంబుజవిహారే॥ ౭

శ్రీమచ్ఛివులెంకె మంచిన పండితారాధ్య వంశామృతా
బ్ధిసంపూర్ణచంద్రమా శ్రీవీర భద్రేశ్వరచరణ చిన్నికేజమా
ధ్వీకపానమత్తమధుపాయమానమానసాంబురుహోకుమా
లాంగుష్ఠగళేష్టలింగాష్ట దళపద్మకర్ణికావిలీనమానే। అప
రిమితవిమానే॥ ౮

నిత్యసర్వజ్ఞత్వాదిపరిపూర్ణ షట్కళాసంధాన ।జననిజ
ఠరకఠోర పీడాపహరణ విరచిత చంద్రశేఖరాంతర్గతస్వా

...నుభవ నిత్యానిత్యవివేకను సంయోగసాక్షే శ్రీగురుకరుణా కటాక్షే । నమస్తేనమస్తేనమః॥.

టీ॥ శ్రీమదఖండ.....జనితే— శ్రీమత్ = సంపత్కారమును, అఖండ=అఖండమును, సత్ =సత్స్వరూపమును అనఁగా భూత భవిష్య ద్వర్తమానకాలములయందును సర్వకాలసర్వావస్థలయందుండునదియును, చిత్ =స్వయంప్రకాశమును అనఁగా నితరసహాయము లేకయే తనకుదానే ప్రకాశించునదియును, ఆనంద=బ్రహ్మానందమే స్వరూపముగాఁగలదియును, నిత్య=శాశ్వతమును, పరిపూర్ణ సమస్తజంతువులయందును వస్తువులయందును పర్వతములయందును బాహ్యాభ్యంతరములయందు నిండినదియును అయిన, దహరాకాశ=హృదయాకాశముయొక్క, సూక్ష్మరంధ్ర=అతిసూక్ష్మమగురంధ్రముయొక్క, అంతర్గత=లోపలనున్నదై, విహరణ=విహరించుచున్న, చిత్ = చిత్తమెను, గంగాగర్భసంభూత=భాగీరధియందుబుట్టిన, చిత్ =చిత్తనియెడు, నీరజ=పద్మముయొక్క, కర్ణికాకుహర=దుద్దనియెడిగుహయందు, జనితే=పుట్టినదానవును, హంసాక్షరసమూహితే= హకారబిందు సకారములచేతఁజుట్టఁ

బడిన దానవును, శాంభవీ.....పుండరీకాఖండలే—శాం
భవీబింబ=మాయాబింబమువలన, సంభూత=పుట్టిన, చి
ద్బిందు=చిద్బిందుసరసియొక్క, సింధు=సింధునదియొక్క, వీచీ
=అలలచేత, సముజ్జనిత=పుట్టింపఁబడిన, డిండీర=నురుగు
లయొక్క, ఖండ = తునుకలయొక్క, అగ్ర=అగ్రభాగము
నందు, పరమసుఖాసనాసీన=విశేషముగా సుఖమునుకలి
గించునట్టి యాసనమునందు నివసించియున్న, హంస=హంస
స్వరూపముయొక్క, ముఖ=ముఖమునందలి, నిశ్వాస=ని
ట్టూర్పువాయువులుకల, ప్రణవకుండలీ=ప్రణవకుండలియొ
క్క, ముఖమండల=ముఖమండలమునందు, మండిత=అ
లంకరింపఁబడిన, హృదయపుండరీకాఖండలే=అఖండమైన
హృదయపుండరీకముకలదానవును, సోమసూర్యాగ్నిమం
డలే=చంద్రసూర్యాగ్నులయొక్క మండలములుకలదాన
వును, ఏతదూర్ధ్వ.....లీనమానే—ఏతదూర్ధ్వ = ఈ
ప్రణవకుండలికి పై భాగమునందున్న, బ్రహ్మరంధ్రస్థాన=బ
హ్మరంధ్రస్థానమునందలి, అగ్ని=అగ్నియొక్కయును, సూ
ర్య=సూర్యునియొక్కయును, చంద్ర=చంద్రునియొక్క
యును, జ్యోతిర్మండల=ప్రకాశమండలముయొక్క, అంత

ర్గత=లోపలనున్న, అసంఖ్యాత=లెక్కలేని, సహాస్ర=వేల యొక్క,గణ=సముదాయముయొక్క, ఆరోహణ=ఎక్కుటలుగల, అక్షర=అక్షరములతో, సహస్రదళ=వేయిదళములుగల, పద్మ=పద్మముయొక్క, కర్ణికా=దుద్దునందు, విలీనమానే=అణఁగియున్న దానవును, అపరిమితవిమానే=అసంఖ్యాతములయిన విమానములుగలదానవును, ఆధా......యోగమానే—ఆధార=ఆధారము, స్వాధిష్ఠాన=స్వాధిష్ఠానము, మణిపూరక=మణిపూరకము, అనాహత=అనాహతచక్రము, విశుద్ధ=విశుద్ధచక్రము,ఆజ్ఞేయ=ఆజ్ఞాచక్రము, పశ్చిమ=పశ్చిమభాగము,అపర=అపరభాగము, సోమ=చంద్రుఁడు,సూర్య=సూర్యుఁడు,అగ్ని=అగ్ని,ఆత్మ=ఆత్మము,ఆకాశ=ఆకాశము, వాయు=వాయువు, అగ్ని=అనలము,సలిల=ఉదకము, పృథివి=భూమి, ఆది=మొదలుగాఁగల,బిందు=బిందువు, ధాతు=ధాతువు, క్షేత్ర=క్షేత్రము,సూత్ర=సూత్రము, కళా=కళలు,విద్యా=విద్యలు, వీనియందు పరిపూర్ణ=నిండిన, ఆత్మేశ్వర=ఆత్మారాముని యొక్క, సుసంయోగమానే=చక్కనిసంబంధము కలదానవు, విద్వజ్జనసమీచీనే=పండితజనమునకు యుక్తమైనదాన

వును, పీత శ్వేత.....పీతే—పీత= పచ్చనిదియును, =తెల్లనిదియును, రక్త=ఎఱ్ఱనిదియును, హారిత = పచ్చనిదియును, నీల=నల్లనిదియును, కర్బుర=కర్బురవర్ణముకలదియును విరజ=ధూసరవర్ణముకలదియునుఐయి,విశ్వ=సమస్తమును, వ్యాప్త=వ్యాపించినదియును, సునీల=మిగుల నల్లనిదియునుఐయిన, తోయద=మేఘమునందలి,విద్యుత్=మెఱుపుయొక్క, లేఖేన=రేఖవలె, భాస్వర=ప్రకాశించుచున్నదియును,ప్రాణాపానసమానాది= ప్రాణాపానసమానములు మొదలుగాఁగల, పరికరణ=పరికరములుగల,వ్యాన=వ్యానమనియెడు, ఉద్యాన=ఆరామమునందలి, పీఠే=పీఠముకలదానవును, పశ్యల్లలాటే=లలాటమునందు నేత్రముకలదానవును,చిన్మయానంద...... కింజల్కమానే—చిన్మయానంద=స్వయంప్రకాశమయమును ఆనందమయమునుఅయిన,మత్=నాయొక్క, మనోంబుజ=హృత్పుండరీకమునందలి,ఉన్నణీమణి= శ్రేష్ఠమగుఉన్ననియొక్క, మందిర=గృహమునందలి, ఆనందకందళ = ఆనందాంకురముల చేత, సమాకీర్ణ = వ్యాప్తమై, తప్త=తపింపఁజేయఁబడిన, సౌవర్ణగర్భ=హిరణ్మయకోశమునందు,చింతామణిమంటప

సహస్ర=చింతామణులచేత నిర్మింపఁబడిన యనేక మంటప
ములయొక్క, స్థూణసహస్ర= ప్రతిమా సహస్రములచేత.
కింజల్కమానే = కింజల్కములవలెనున్న దానవును, జగ
ద్యోతమానే=లోకములను బ్రకాశింపఁ జేయుచున్న దాన
వును, భ్రూకుటీ......నాగారే — నిటల=ఫాలభాగము
నందు, కుటిల=వంకరయైన, భ్రూకుటీ = బొమముడులు
కలిగి, శుద్ధ=స్వచ్ఛమైన, స్ఫటిక=స్ఫటికములచేతను, ఘటిత
=కూర్పఁబడినట్టియు. పటుతర= పెద్దదియగు, నవరత్న=
తొమ్మిదివిధములైన రత్నములుగలిగినట్టియు, శయ్యా=
పడకయందు, సమాసీన=కూర్చుండిన, చతుల=సమర్థమైన,
చిద్బిందుపీఠ = చిత్తనియెడు బిందువుయొక్క పీఠమునందు,
స్థిత=ఉన్న, శాంభవి = మహాశక్తియొక్క, అనంగామూల
ప్రకృతియొక్క, చరణ=పాదములయందు, సంఘృష్ట = పడి
యున్న, మునికోటి= మునిసమూహములయొక్క, కిరీట=
కిరీటములయందలి, పతక = పతకములయందలి, నవరత్న=
నవరత్నములచేతను, రంగవల్లీ=రంగవల్లులచేతను, సుశో
భన= చక్కఁగాఁ బ్రకాశించుచున్న, ఆగారే=గృహముకల
దానవును, సంతతహృదంబుజవిహారే= ఎడతెగక హృదయ

పద్మమునందుసంచరించుచున్న దానవ్రను, శ్రీ మచ్ఛివ...... విలీనమానే__ శ్రీమత్ =సంపత్కరమైన,శివ్రలెంక మంచిన పండితారాధ్యవంశ = ఈపేరుగలవంశమనియెడు, అమ్బ్ధి=క్షీరసముద్రమునకు, పూర్ణచంద్రమాః= రాకాచంద్రుడైన, శ్రీవీరభద్రేశ్వర=సంపత్కరుడగు వీరభద్రేశ్వరుడనువానియొక్క, చరణ=పాదములనియెడు, చిన్నరేజ=ప్రకాశించుచున్న పద్మములయందలి,మాధ్వీక= తేనెయొక్క, పాన=త్రాగుటచేతను. మత్త=మదించిన, మధుపాయమాన = తుమ్మెదవలెనున్న, మానసాంబురుహ= మనఃపద్మమునందలి, అక్షమాలాంగుష్ఠగత=అక్షమాలాంగుష్ఠమును పొందిన, ఇష్టలింగ = అభీష్టలింగముయొక్క, అష్టదళపద్మ=ఎనిమిదిదళములుగలపద్మమునందలి, కర్ణికా =కర్ణునందు, విలీనమానే= అడగియున్న దానవ్రను. అపరిమితవిమానే = అంతులేనివిమానముగలదానవ్రను, నిత్య సర్వ......సంయోగసాక్షే__ నిత్యా= శాశ్వతమైన, సర్వజ్ఞత్వ=సర్వజ్ఞత్వము, ఆది=మొదలుగాఁగల, పరిపూర్ణ= సంపూర్ణమైన, షట్కళా =ఆఱువిధములయిన విద్యలను, సంధాన=సంధానముచేయునట్టి,జననీ=తల్లియొక్క, జఠర

=గర్భమనియెడు కఠోర=కఠినమైన, పీఠ=పీఠమును, అప
హారణ=అపహరించునట్లు, విరచిత=నిర్మింపఁబడిన, చంద్ర
శేఖర = చంద్రశేఖరుఁడనువానియొక్క, అంతర్గత=మన
స్సునుపొందియున్న, స్వానుభవ=ఆత్మానుభవముయొక్క
యును, నిత్యానిత్యవివేక = నిత్యానిత్యవస్తువివేచనముయొ
క్కయును, సుసంయోగ = చక్కనిదగుసంధానమునకు,
సాక్షీ=సాక్షియైనదానవును(అయిన), శ్రీగురుకరుణాకటా
క్షే= సంపత్కరుఁడైనగురువుయొక్క కరుణాకటాక్షమా!
తే=నీకొఱకు, నమః=నమస్కారము, తే=నీకొఱకు,నమో
నమః=పలుమాఱునమస్కారము.

తా॥ సంపత్కరమును అఖండమును సచ్చిదానంద స్వ
రూపమును శాశ్వతమును పరిపూర్ణమును అయిన దహరా
కాశమునందలి సూక్ష్మరంధ్రములలోపల విహరించుచున్న
చిత్తనియెడు గంగానదియొక్క గర్భమునందు పుట్టిన ప్రకా
శకమలముయొక్క దుద్దనియెడు గుహయందు అనఁగా
ఆత్మగుహయందుఁబుట్టినదానవును, హంసస్వరూపమగు
దానవును, మాయవలనఁబుట్టిన చిద్బిందువనియెడు సింధు
నదియొక్క అలలచేతను పుట్టింపఁబడిన నురుగుఁతుంపురుల

యొక్క అగ్రభాగమునందు మిగులసుఖకరమైన సింహాసనమునందుకూర్చున్న పరమహంసయొక్క ముఖమునందలి నిశ్వాసముగల ప్రణవకుండలియొక్క ముఖమునందలమందు అలంకరింపఁబడిన హృత్పుండరీకము కలదానవును, సూర్యచంద్ర అగ్నిమండలములు గలదానవును, ఈ ప్రణవకుండలికి పైభాగమునందున్న బ్రహ్మరంధ్రస్థానమునందలి సూర్యచంద్ర అగ్నిమండలములు జ్యోతిర్మండలములయొక్క లోపలనున్న లెక్కలేని గణములయొక్క ఆరోహణములుగల అక్షరములతో వేయిదళములుగల కమలముయొక్క మధ్యనందు అణఁగియున్న దానవును, అనేకములయిన విమానములుగలదానవును, మూలాధారస్వాధిష్ఠాన మణిపూరక అనాహత విశుద్ధ ఆజ్ఞేయంబులను షట్చక్రములయందును సంచరించునట్టి మహిమకలదానవును, మండలత్రయములు కలదానవును, పృధి వ్య ప్తేజో వాయ్వాకాశస్వరూపురాలవును, బిందువు ధాతువు క్షేత్రము సూత్రము కళలు విద్యలువీనియందునిండిన ఆత్మారాముని యొక్క చక్కనిసంబాధము కలదానవును, పంచకు యుక్తమైనదానవును,-పచ్చనిదియును తెల్లనిదియు

ఎఱ్ఱనిదియును ఆకుపచ్చనిదియును నల్లనిదియును కర్బుర వర్ణముగలదియును ధూసరవర్ణముగలదియును అయి యంతటను వ్యాపించినదియును మిగుల నల్లనిదియును అయిన మేఘమునందలి మెఱుపుతీఁగవలెఁ బ్రకాశించుచున్నదానవును, ప్రాణాపానసమానములు మొదలుగాఁగల పరికరములతోఁ గూడుకొనిన వ్యాసమనియెడు ఆరామమునందలి పీఠముకలదానవును, ఫాలనేత్రముకలదానవును, స్వయంప్రకాశమును ఆనందమయమును అయిన నాహృత్పుండరీకమునందలి శ్రేష్ఠమగు ఉన్మనియొక్క గృహమునందలి ఆనందాంకురములచేత వ్యాప్తమై తోఁపింపఁజేయఁబడిన హిరణ్మయకోశమందలి చింతామణులచేత నిర్మింపఁబడిన మంటపసహస్రములచేత కింజల్కములవలెనున్న దానవును ఎల్లలోకములను ప్రకాశింపఁజేయుచున్నదానవును ఫాలభాగమునందు నంకరమైన బొమముడుములుకలిగి స్వచ్ఛమైన స్ఫటికములచేతను కూర్పఁబడినట్టియు నవరత్నములు చెక్కఁబడిన పడకయందు కూర్చుండి బిందుపీఠమునందున్న మూలప్రకృతియొక్క పాదములయందుపడియున్న మునిసమూహములయొక్క కిరీటములయందలి పతక

ములయందలి నవరత్నములచేతను బాగాప్రకాశించుచు
న్న గృహముగలదానవును, ఎడతెగక హృదయపద్మము
నందు సంచరించుచున్న దానవును, శివలెంకమంచిన పండి
తారాధ్య వంశమనియెడు క్షీరసముద్రమునకు రాకాచం
ద్రుడైన వీరభద్రేశ్వరుడను మహాపురుషునియొక్క పాద
పద్మములయందలి తేనెను త్రాగుటచేతను మత్తతనుబొం
దినతుమ్మెదవలెనున్న మనఃపద్మమునందలి యక్షమాలాం
గుష్ఠమును బొందిన యిష్టలింగముగల యష్టదళపద్మము
యొక్క దుద్దునందు అణగియున్నదానవును, అంతులేని
పమానముకలదానవును, నిత్యసర్వజ్ఞత్వము, మొదలుగా
గల షట్కాళ లనుసంధానమునుచేయునట్టితల్లియొక్కగర్భ
మనియెడు కఠినమగుపీఠమును అపహరించునట్టిచంద్రశేఖ
రునియొక్క మనస్సునందలి ఆత్మానుభవమునకు నిత్యా
నిత్యవస్తువివేకమునకు సాక్షియైనదానవును, సంపత్కారు
డైన గురువుయొక్క యొకకరుణాకటాక్షమా! నీకొరకు
పలుమారులు నమస్కారము. అని తాత్పర్యము.

బ్రహ్మబిలము సమాప్తము.

నోటీసు.

ఈ పుస్తకములు తెలుఁగు తెలిసిన సమస్తమైన పురుషులకును స్త్రీలకును బాలురకును వృద్ధులకును పండితులకును పామరులకును చక్కఁగాఁ దెలియునట్లు లను చదువువారికిని వినువారికిని అత్యంతాహ్లాదము కలుగు నటులను మనోహరమగు వ్యాసశైలిని వ్రాయఁబడెను. ఇందు వేదాంతవిషయముబాగుగ తెలియఁగలదు. చదివినమాత్రముననే యెట్టిమూఢునికైనను జ్ఞానము కలుగును.

1. బ్రహ్మవిద్య. యోగశాస్త్రము.

(ఎనిమిదవకూర్పు) వెల రూ. 2-0-0

ఇది ఉపనిషద్వాక్యార్థముల ననుసరించి అనుభవార్థములతో వ్రాయఁబడినది. ఇందు గురువు లక్షణము, సాధనచతుష్టయ సంపత్తి తాపత్రయములు, ఈషణత్రయములు, రాగద్వేషాదులు, యజ్ఞోపవీతము, సుఖాసనము, సమాధి, ఏకాంతస్థలము, చక్రవిషయము, వీణాదండము, సుషుమ్న, బ్రహ్మరంధ్రము, కుండలినీశక్తి, పరమహంస, అమనస్కము, మొదలగునవి.

2. సుజ్ఞానబోధిని. వెల రూ. 2-8-0

సకల తత్త్వార్థవేత్తయయిన శుకయోగి అగ్నిదేవునకు నుపదేశరూపమునఁ జెప్పిన ధర్మార్థకామమోక్షములనెడు చతుర్విధ పురుషార్థములను దెలుపునట్టి అతి విచిత్రములును నీతియుక్తి చమత్కార హాస్యరసయుక్తములగు ధర్మములు. పెద్దసైజు, 415 పేజీలు. రెండవ కూర్పు.

ఈ పుస్తకములోని విషయములు పూర్తిగాఁ దెలుపుటకు వీలు లేక కొన్ని మాత్రమే యీక్రింద వివరించితిమి:- ఖాండదీప ప్రభావము, ఆడుదానికిగలసాహసము; కామముయొక్క మహిమ; భోగముది బ్రాహ్మణునికి నీతులు చెప్పుట; జితేంద్రియత్వము; శ్రీరంగములోని చంద్రపుష్కరణిస్నానమహిమ; పతివ్రతాలక్షణములు; అంకుశాలిలక్షణములు; పాతివ్రత్య ప్రభావము, సుందోపసుందులను రాక్షసులకథ, సాముద్రిక స్త్రీపురుషలక్షణములు, అనసూయ ప్రభావము, పిండోత్పత్తి, పతివ్రతాశిరోమణియయిన లోపాముద్రమహిమ, చంద్రునికి క్షయరోగము సిద్ధించుట, పరబ్రహ్మ స్వరూపనిర్ణయము,

ఇల్లాండ్ర కైకాక వేశ్యలకుసయితము పాతివ్రత్యమువలన సద్గతికలదనుట, తులసిబృందావనమహిమ, కార్తీకమాస మహాత్మ్యము, పుష్పగిరిమహిమ, వైశాఖమాస మహాత్మ్యము, గయాక్షేత్రమహిమ, గంగాప్రభావము, కాశీక్షేత్రమహిమ, ప్రయాగలో త్రివేణిసంగమస్నానమహిమ, మాఘమాసమాహాత్మ్యము, చిదంబరక్షేత్ర మాహాత్మ్యము, పురుషుల సాముద్రిక లక్షణములు; ఏకాదశీవ్రతము; అందుల ఫలము; ప్రాణాయామము; సమాధిలక్షణము; మహావాక్యములు.

3. భగవదుత్తరగీత. వెల రూ 1-4-0

శ్రీకృష్ణపరబ్రహ్మమూర్తి భారత యుద్ధానంతరమందు అర్జునునకు తటస్థస్వరూపలక్షణములచేత పరబ్రహ్మతత్త్వమును బోధించెను. ఇదియే భగవదుత్తరగీత. ఇది నాలుగధ్యాయముల గ్రంథము. ఇందు అంగన్యాస కరన్యాసములు ధ్యానము టీకా తాత్పర్యములు అంతరార్థములు విశేషార్థములు అనుభవార్థములు వ్రాయబడెను. ఇందుబ్రహ్మనిష్ఠ, మనోలయము, ఇడాపింగళసుషుమ్నలు, అర్చిరాది ధూమాది మార్గములు, ఖేచరీముద్ర, పంచ

కోశములు, షట్చక్రములు, యమాద్యష్టాంగంబులు, అఖండానుసంధానము, బ్రహ్మవేత్తలు, హంసవిషయము, యోగవిషయము, ప్రణవము, ప్రాణాయామము, చిదాకాశము, ధ్యానయోగము, ఆత్మమంత్రము, హృదయకమలము, మొదలుగాఁగల అనేకవిషయములు తేటతెల్లముగ తెలుపఁబడెను. పెద్దసైజు,124 పేజీలు, 4 అధ్యాయములు. 205 శ్లోకములు, (రెండవకూర్పు)

4.	జ్ఞానాంజనము.	వెల 4 అణాలు.
5.	వేదాంతసారము	వెల 4 అణాలు.
6.	బ్రహ్మబిలము	వెల 4 అణాలు.

ఇందు వేదాంతము, యోగము, బ్రహ్మరంధ్రము, భుజగశక్తి, షట్చక్రములు, సహస్రారము, ప్రణవము, బ్రహ్మబిలము, పరమహంస, బ్రహ్మవేత్తలు; హృత్పద్మము, పావకస్థానము, ద్వాదశస్థానము యోగవిషయము, సాంఖ్యతారక అమనస్కంబులు, భావములు, అనుభవములు. పరబ్రహ్మతత్వము మొదలగునవి తెలుపఁబడెను.

గొల్లపూడి దుర్గాప్రసాదరావు గారికి,

గుంటూరు